# అర్ధరాత్రికి అటువైపు

...దంతూరి పండరీనాథ్...

ఆ రాత్రి వర్షం కుండపోతగా కురుస్తోంది. దానికి తోడు విపరీతమైన చలిగాలి. ఎక్కడో తుపాను వచ్చినట్టుంది.

నేను మాత్రం నా ఇంట్లో 'కుర్లాన్' పరుపుమీద వెచ్చగా పడుకున్నాను. పడుకుని గాజు కిటికీల్లోనుండి బయటి ప్రకృతి బీభత్సాన్ని చూస్తున్నాను.

నా పక్కనే పడుకున్న అమ్మాయికి ఇరవై ఏళ్ళుండవచ్చు. పేరు తెలియదు. తెలుసుకోవాల్సిన అవసరమూ అనిపించలేదు. అందం ఎలా వుంటేనేం? మేం కప్పుకున్న 'సింటెక్స్' రగ్గు కింద ఆ అమ్మాయి పూర్తి నగ్నంగా ఉంది. అదీ నా అవసరం!

ఇంతలో ఫెళఫెళమంటూ ఉరుములు... మెరుపులు... ఆమె నాకు మరింత దగ్గరగా హత్తుకుపోయింది.

"దూరం జరుగు" అన్నాను ముక్తసరిగా.

"ఊహు..." అంది కదలకుండా.

"ఏం?"

"ఉరుములంటే భయం"

లేచివెళ్ళి కిటికీలు, వాటికున్న పరదాలు వేస్తూ బయటికి చూశాను. వర్షం ఇప్పుడప్పుడే ఆగేట్టు లేదు. రోడ్డు పక్కన మూసిన షాపుల ముందర, వర్షం పడని మెట్లమీదా, చెట్లకిందా జనం. చాలీచాలని బట్టలుకప్పుకుని చలికి అవస్త పడుతున్న అనాథలు బిచ్చగాళ్ళు... కనపడే ఏ చిన్న ఆశ్రయాన్నికూడా వాళ్ళు వదిలిపెట్టలేదు. చివరికి నా ఇంటిముందు చిన్న 'పోర్టికో' కూడా ఓ ఆకారానికి ఆశ్రయమయింది. కారు 'డోర్స్' లాక్ చేశారు కాబట్టి సరిపోయింది. లేకపోతే అందులోకూడా ఆశ్రయం తీసుకునే వాళ్ళేమో! అసలు గేటు తెరుచుకుని లోపలికి రావడమే సాహసం. కాని వాళ్ళ అవసరం అలాంటిది. జాలేసింది. ఇక్కడున్న వాళ్ళే ఇంత అవస్త పడుతున్నారే!... పాపం! తుపానులో చిక్కుకున్న వాళ్ళెంత బాధపడుతున్నారో!... అని నేనూ బాధపడ్డాను. అంతకంటే ఏం చేయగలను మరి?

తిరిగివచ్చి మంచంమీద పడుకున్నాను.

ఆమె ఓ చేత్తో 'టేబిల్ లాంపు' ఆర్పేసింది.

గదిలో ఎరుపురంగు 'బెడ్‌లైట్' వెలుతురు మిగిలిపోయింది. రగ్గును నాక్కూడా కప్పుతూ మీదకు పాకింది.

"వద్దు" అన్నాను.

"ఎందుకు?" అంది.

నేనేమీ చెప్పలేదు. కోరిక చంపుకోలేక తెచ్చుకున్నానేగాని, ఆమెకు నా మనసులోని ఘర్షణ ఏం తెలుసు?

"నా రేటు రాత్రికి ఐదు వందలు" అంది.

"ఇస్తాను"

"కనీసం వందకోసారన్నా నలిపేస్తావనుకున్నాను"

"..."

"అన్ని ఇంతమాత్రానికే ఎందుకు తీసుకువచ్చావ్?

ఆ అమ్మాయి చదువుకున్న అమ్మాయని మొదటిసారి తెలిసింది.

"ఉప్పూ కారం తినే శరీరంకదా... దటీజ్ ద ప్రాబ్లెమ్."

"అఫ్‌కోర్స్! అదొక్కటే మీ ప్రాబ్లెమ్. కాని నాకు రెండు ప్రాబ్లెమ్స్!... ఒకటి డబ్బు... రెండోది నాదీ ఉప్పూకారం తినే శరీరమే!..."

ఆ తర్వాత నన్నింక మాట్లాడనీయలేదు. చేయాల్సినన్ని చేసింది. జరగాల్సినదంతా జరిగిపోయింది. ఆమె అలసిపోయి నిద్రలోకి జారుకుంది. నేనుమాత్రం నిద్రపోలేకపోయాను.

భార్య సునీత రూపం కళ్ళముందు కదులుతోంది. "మీరేనా ఇలా ప్రవర్తించింది??" అని కన్నీళ్ళతో అడుగుతుంటే సిగ్గుతో కళ్ళు మూసుకున్నాను.

నేను సునీతని ప్రేమిస్తున్నాను. పిచ్చిగా ప్రేమిస్తున్నాను. ఎంత పిచ్చిగా అంటే... నా మనసులో ఆమె రూపం, పెదాలపైన ఆమె పేరు... ప్రణయంలో అణువణువునా ఆమే!... 'ఒకవేళ సునీత పుట్టి వుండకపోతే... నాకు ఈ ప్రపంచంలో ఏనేమీ లేదు' అనిపించేటంత పిచ్చిగా ప్రేమిస్తున్నాను. కాని... ఈరోజు... ఈ రాత్రి జరిగిందేమిటి? పెళ్ళయి రెండేళ్ళయినా ఏనాడూ మేం విడివిడిగా ఉండలేదు. తల్లి ఆరోగ్యం బాగా లేక సునీత పుట్టింటికి వెళ్ళింది. తప్పనిసరి పరిస్థితుల్లో నెలరోజులుగా అక్కడే వుండిపోయింది. ఆమాత్రం విరహానికే ఎంత సిగ్గు పడాల్సిన పనిచేశాడు తను?

శరీరం మనసుని బలహీనపరచిన క్షణాలని గుర్తుచేసుకుంటూ అలాగే పడుకున్నాను. ప్రేమ వేరు, కామం వేరు. కామంతో ఓరాత్రి నేను శారీరకంగా పతనమయినా... నా ప్రేమ పవిత్రమయింది. ఎందుకో ఈ ఆలోచనతో నేను రాజీపడలేకపోయాను. ఒకవేళ కోరికలు దహించే ఓ రాత్రి సునీత కూడా ఇలాగే పతనమయి... తర్వాత నా ప్రేమమాత్రం పవిత్రమయింది. అంటే... తనెలా రియాక్ట్ అవుతాడు? ఆ ఆలోచనే భరించలేకపోయాను. ఛఛా... సునీత అలాంటిది కాదు. తను తప్పు చేశాడు. జీవితంలో మొదటిసారి ఈ తప్పు చేశాడు. మరోసారిలా చేయకూడదు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ తప్పు పునరావృతం కాకూడదు.

గోడ గడియారం నాలుగు గంటలు కొట్టింది.

అప్పటికప్పుడు ఆ అమ్మాయిని లేపి కార్లో తీసుకెళ్ళి చెప్పినచోట దిగబెట్టి వచ్చేశాను.

"సునీతా, నేను పడుకున్న మంచంమీద మరో అమ్మాయితో నేను పడుకున్నాను" అనే నిజం నన్ను దహించివేయసాగింది. మంచంమీద పడున్న నలిగిన పూలని తీసి కిటికీనుండి బయట పారేశాను. ఆ 'బెడ్‌షీట్' తీసి మరోటి పరిచాను. మలినమైన నా శరీరాన్ని వేడినీటి షవర్ కింద వదిలేసి నిలబడ్డాను. అలా ఎంతసేపో.

డోర్ బెల్ మోగడం వినిపించి గబగబ టవల్ చుట్టుకుని వెళ్ళి తలుపు తెరిచాను. ఎదురుగా పాలవాడు... వర్షంలో తడవకుండా ఓ గోనెసంచి కప్పుకుని నిలబడ్డాడు. పాలుపోయించుకెళ్ళి కాఫీ పెట్టి పొడి బట్టలేసుకున్నాను. మళ్ళీ డోర్‌బెల్ మోగింది. వెళ్ళి తలుపు తెరిచాను. ఎదురుగా సునీత! చిరునవ్వులు చిందిస్తూ... అమాంతం కౌగిట్లోకి తీసుకున్నాను.

"వాట్ ప్లెజెంట్ సర్‌ప్రయిజ్!

సువ్వలా ఒదిగిపోయింది. ఎలాగున్నారండీ?"


> **సునీత మరీ అందంగా వుంది. ఆ మాటే అంటే అటు తిరిగి అరచేతుల్లో మొహం దాచుకుంది. సునీత సిగ్గు పడుతోందని నాకు తెలుసు. ప్రతి చిన్న 'కామెంట్'కి సిగ్గుపడిపోతుంది. అప్పుడు ఆమె అందానికో ప్రత్యేకత**

"ఎన్నో యుగాల ఎడబాటు తర్వాత కలుసుకున్న ప్రాణాన్ని కౌగలించుకున్నట్లనిపించింది. కళ్ళు చెమర్చాయి. "నువ్వెలా వున్నావ్?"

"ఇలా?" అంది గుండెలమీద చిన్నగా కొరుకుతూ.

"యూ నాటీ!" ఇంట్లోకి తీసుకెళ్ళాను.

"ముందు కాఫీ పెట్టండి" అంటూ టవలందుకుని తల తుడుచుకుంటూ బాత్‌రూమ్‌కేసి వెళ్ళబోతుంటే ఆపాను.



వర్షంలో నిలువెల్లా తడిసి వంటికతుక్కుపోయిన చీరలో సునీత మరీ అందంగా వుంది. ఆ మాటే అంటే అటు తిరిగి అరచేతుల్లో మొహం దాచుకుంది. సునీత సిగ్గు పడుతోందని నాకు తెలుసు. ప్రతి చిన్న 'కామెంట్'కి చాలా సిగ్గుపడిపోతుంది. అప్పుడు ఆమె అందానికో ప్రత్యేకత వస్తుంది. మెడమీద వెచ్చగా ముద్దు పెట్టుకున్నాను. ఆ తర్వాత నేనేం చేస్తానో ఆమెకు తెల్సు. గబుక్కున బాత్‌రూమ్‌లోకెళ్ళి తలుపేసుకుంది.

స్నానం చేసి బయటికి రాగానే వేడివేడి కాఫీ అందించాను. కాఫీ తాగేసి నాకేసి చూసింది. ఆ కళ్ళల్లో ఎప్పుడూ చిలిపి తనమే! కానయితే రాత్రి ప్రయాణంవల్ల కాస్త అలసిపోయినట్లున్నాయి. దగ్గరకు తీసుకున్నాను.

"అమ్మకెలా వుంది?" అడిగాను.

"ఇప్పుడు ఫర్వాలేదు"

"టెలిగ్రామ్ ఇస్తే స్టేషన్‌కొచ్చేవాణ్ణిగా"

"మిమ్మల్ని విడిచి మరో క్షణంకూడా వుండలేననిపించింది. వెంటనే బయలుదేరి వచ్చేశాను" అంటూ నా యెదమీద తల వాల్చేసింది. "స్టేషన్లో దిగి ఫోన్ చేశాను. వర్షానికి లైన్ చెడిపోయిందేమో? కలవలేదు"


"అవును" మరింత దగ్గరగా హృదయానికి హత్తుకున్నాను. నేనప్పటికే చాలా అలసిపోయాను. అయినా నాలో వివశత్వం మొదలయింది. విచ్చుకున్న కురులు, మెత్తని వళ్ళు, వెచ్చటి ఊపిరి, లిరిల్ సబ్బు పరిమళం.. ఇవన్నీ అందుకు కారణం కాదు.., ఆమె నా సునీత! అదీ కారణం. మంచంవైపు నడిచిన మరి కాసేపట్లో మిగతా ప్రపంచాన్ని మరచిపోయాం. మా ప్రేమైక ప్రణయం పరాకాష్టకు చేరింది. ఇద్దరి గుండె చప్పుళ్ళు లయబద్ధంగా కదులుతున్నాయి. ఆ క్షణంలో గుర్తుకొచ్చింది. రాత్రి నేను సాగించిన ఘనకార్యం... 'ఇలాంటి ప్రేమ దేవతతో కాస్త ఎడబాటు కలిగేసరికి మరొకరితో ఎలా గడపగలిగాడు తను? నామీద నాకే అసహ్యమేసింది. జరిగింది చెప్పి 'నన్ను క్షమించవూ?' అని సునీతనడగాలనిపించింది. కాని చెప్పటానికి నోరు రాలేదు. పురుషాహంకారమో, ఆత్మాభిమానమో... అదేమిటో తెలియదు. అది అడ్డు వచ్చింది. ఎనీవే!... పాస్ట్ ఈజ్ పాస్ట్... మరచిపోవాలని, ఎంత తేలిగ్గా తీసేస్తున్నాడు రాత్రి సంఘటనని!... తనలాగే సునీత ప్రవర్తించి ఇలాగే అనుకుంటే? ఛఛా... వెధవ ఆలోచన్లు...

సునీత ఉత్త అమాయకురాలు. అలాంటి సునీతని మోసం చేశాడు తను. కళ్ళు చెమ్మగిల్లాయి మరోసారి. సునీతకేసి చూశాను. కళ్ళు మూసుకుని పడుకుంది.

"ఐ లవ్‌యూ డియర్!" సునీతని మరింత గాఢంగా పెనవేసుకున్నాను.

"ఐటూ!" వణికే పెదాలతో రహస్యంగా అంది.

* * *



డా. నాగేష్

# మీరూ మీ మానసిక

కిరణ్మయి (వికారాబాద్)

నాకు జ్ఞాపకశక్తి చాలా తక్కువ' అసలు కొద్ది మందికి ఎందుకు మతిమరుపు వస్తుంది? నా జ్ఞాపకశక్తి పెరగాలంటే ఏం చేయాలి?

శరీరానికి ఎలా విశ్రాంతి అవసరమో, మనస్సుకు కూడా అలానే అవసరం. ప్రతీ మనిషికీ, అనునిత్యం ఎన్నో సమస్యలు ఎదురౌతుంటాయి. వాటిని గురించి అతిగా ఆలోచించినప్పుడు మనస్సు ప్రశాంతత ఉండదు. ఎప్పుడైతే మనస్సుకు ప్రశాంతత ఉండదో, అప్పుడు ఏకాగ్రత రాదు. ఏకాగ్రత లేనప్పుడు, జ్ఞాపకశక్తి తగ్గుతుంది. మానసిక ఆందోళన వల్లకాని, వంశపారంపర్యంగా కాని జ్ఞాపకశక్తి లేకపోవచ్చు. శరీరాన్ని, మనస్సుని "రిలాక్స్‌డ్" గా ఉంచినప్పుడు, జ్ఞాపకశక్తి పెరుగుతుంది. "హిప్నాటిజం"ద్వారా శరీరాన్ని, మనస్సును బాగా "రిలాక్స్" చేయవచ్చును.

రవి (జమ్మలమడుగు)

మా తమ్ముడు కొద్దిగా "మెంటల్". డాక్టరుకు చూపిస్తే "కరెంట్‌షాక్" ఇవ్వాలి అని చెప్పారు. కాని కరెంట్ షాక్ ఇస్తే, పూర్తిగా పిచ్చివాడయి పోతాడేమో అని మా భయం. మీ సలహా?

మీ తమ్ముణ్ణి మీరే మెంటల్ అంటున్నారు కాబట్టి మీ డాక్టరుగారు చెప్పినట్టే చేయండి. కరెంట్ షాక్ ఇస్తే, పిచ్చివాళ్ళవుతారు అనేది కేవలం ఒక అపోహ మాత్రమే! కరెంట్ షాక్ అనేది అనుభవజ్ఞులయిన సైకియాట్రిస్టులు మాత్రమే ఇవ్వగలరు.

శివుడు (ఆళ్ళగడ్డ)

నాకు దాదాపు ఒక సంవత్సరం నుండి నిద్రపట్టడంలేదు. అనేక

---

సాయంత్రం ఆఫీసునుండి వచ్చేసరికి సునీత విపరీతమైన జ్వరంతో మంచంలో పడుకుని వుంది. డాక్టర్ని పిలిపించాను. మందులు రాసిచ్చాడు. రెండో రోజు జ్వరం మరింత ఎక్కువైంది. మళ్ళీ డాక్టరు వచ్చి వేరే మందులు రాసిచ్చాడు. ఆఫీసుకెళ్ళకుండా దగ్గరే ఉండి వేళ ప్రకారం మందులు వాడాను. సునీత జ్వరం తగ్గలేదు. స్పృహలేకుండా పడుకుంది. మూడోరోజు టెంపరేచర్ బాగా పెరిగిపోయింది. కార్లో నర్సింగ్‌హోంకి తీసుకెళ్ళాను. సునీత పల్సు చూసిన డాక్టరు పెదవి విరిచాడు. నా మస్తిష్కం పిచ్చెక్కినట్లు మొద్దుబారిపోయింది.

స్నేహితులు, చుట్టాలు ఎవరెవరో వచ్చారు. ఏమేమో చెప్పారు. అన్నారు. సునీతని శ్మశానానికి తీసుకెళ్ళడం, పూడ్చిపెట్టడం అంతా నా కళ్ళముందే జరిగిపోయింది. మాటా పలుకూ లేని నన్నెవరో ఓ హాస్పిటల్లో చేర్పించారు. కొన్ని రోజులయ్యాక కోలుకున్నాను.

సునీత లేని ఈ ప్రపంచంలో ఇక నేనుండడం అసంభవమని తెలుసు. వెళ్ళే ముందు ఒక్కసారి సునీత సమాధిని చూడాలనిపించింది. అప్పుడు అర్ధరాత్రయింది. హాస్పిటల్‌నుండి బయటపడ్డాను.

తెలీకుండానే నా కాళ్ళు శ్మశానంకేసి నడిచాయి. సునీత సమాధి దగ్గర ఆగిపోయాయి.

సమాధిమీద నల్లరాయి వెన్నెల్లో మెరుస్తోంది. దానిమీద చెక్కిన అక్షరాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.

సునీత పుట్టిన తేది మరణించిన తేది ఆ క్రింద 'ప్రేమదేవత' అని వుంది. నేనే అలా చెక్కించమని అడిగానేమో! లేకపోతే ఆమెను అంత ఖచ్చితమైన అక్షరాల్లో ఎవరు చెప్పగలరు?

నిస్సత్తువగా కూలిపోయాను.

సమాధిమీద తల ఆనించి తనివిదీరా ఏడ్చాను. ఏడ్చి ఏడ్చి శ్మశానమంతా పిచ్చాడిలా తిరిగాను. అక్కడినుండి బయటికెళ్ళాలనిపించలేదు. నా సునీత లేని ప్రపంచమంతా ఓ శ్మశానంలాగే తోచింది. చివరకు అలసి సొలసి ఓ సమాధిమీద పడుకున్నాను. పైన ఆకాశంకేసి చూస్తూ నిద్రలోకి జారుకున్నాను.

ఎప్పుడో... ఉలుక్కున మెలకువ వచ్చింది. ఏవో చప్పుళ్ళు... కళ్ళు తెరిచాను. మసక వెన్నెల... నాకింద భూమి కదులుతోంది... భూమికాదు... సమాధి!! గబుక్కున పక్కకి గెంతాను. నేనిందాక పడుకున్న సమాధి మీది రాళ్ళు, సిమెంటు తాపటం పచ్చి మట్టిలా విచ్చుకుంటున్నాయి. నిశ్చేష్టుడినైచూస్తూ వుండిపోయాను. సమాధిలోనుండి ఓ అస్థిపంజరం లేచింది. భయంతో వంట్లో రక్తం గడ్డకట్టుకుపోతోంది. ఆ అస్థిపంజరం నన్ను పట్టించుకోలేదు. దాని తాలూకు సమాధిమీది పాలరాతిమీద చెక్కిన అక్షరాలను చూస్తూ నిలబడింది. వాటిని నేనూ చదివాను.

డా. దీన్‌దయాళ్

కరుణామయుడు, ప్రేమశీలి.

---



## ఇళయరాజా


1976లో 'అన్నాకిలి' అనే తమిళ చిత్రానికి సంగీతాన్ని సమకూర్చడం ద్వారా చిత్రరంగానికి వచ్చిన ఇళయరాజా ఈ 15 సంవత్సరాల్లో 500 చిత్రాలకు సంగీతాన్ని సమకూర్చాడు.

ఇళయరాజా 500వ చిత్రం మణిరత్నం దర్శకత్వం వహిస్తున్న 'అంజలి'.

చిన్నతనంలో ఆకలి దప్పికలతో ఎంతో పేదరికాన్ని అనుభవించిన ఇళయరాజా పట్టుదలతో ఈరోజు ఈ స్థాయికి ఎదిగాడు.

తెలుగు చిత్రం 'జగదేకవీరుడు – అతిలోక సుందరి' ఇళయరాజా 501వ చిత్రంగా రిలీజ్ అయింది.

—బి.వి.జగన్మోహనరావ్



# సమస్యలు

మందులు వాడాను. కాని లాభంలేదు. ఎప్పుడూ భయంగా ఉంటుంది. నా వయస్సు 32 సంవత్సరాలు. నేను బాగుపడాలంటే ఏం చేయాలి?

మీది ఒకరకమైన మానసిక జబ్బు మాత్రమే! సెల్ఫ్ హిప్నాసిస్ ద్వారా మీ జబ్బును పూర్తిగా నయం చేయవచ్చు!

డా. జ్యోత్స్న (విడవలూరు)

నేను ఎంబిబిఎస్ చదువుతున్నప్పటి నుండి నాకు "Zeet" అనే మందు అలవాటు అయింది. ఎంత మానుదామన్నా మానలేకపోతున్నాను. ప్లీజ్ హెల్ప్‌మీ.

మెడికల్ రిప్రెజెంటేటివ్‌లకి, డాక్టర్లకి, నర్సులకి మందులు అందుబాటులో ఉండడంవల్ల వాళ్ళు కొన్నిరకాల మందులకి అలవాటు పడడానికి అవకాశం ఉంటుంది. మీ విషయంలో కూడా ఇదే జరిగింది. మీరు "హిప్నాటిజం" ద్వారా దీనిని మానవచ్చును. కాని మీ సహకారం అవసరం.

పద్మ (హైదరాబాద్)

మా వారికి, మా నాన్నకి పడదు. మా నాన్న మా ఇంటికి వస్తే, ముఖం తిప్పుకుంటారు. నేను మా నాన్న ఇంటికి వెళ్దామంటే రారు. నాకు తండ్రి భర్త ఇద్దరూ ఇష్టమే. ఈ సమస్యతో నాకు నిద్రకూడా రావటంలేదు.

మీ వారికి మీ నాన్నకి ఎందుకు మనస్పర్థలు వచ్చాయో కనుక్కొని, ఆ చిక్కుని ముడి తీయడం సులువైన పద్ధతి, తాను రానన్నారు కాని మిమ్మల్ని వెళ్ళొద్దని అనలేదు కదా! ఏమైనా మీరు మీ భర్తతో ఉండడమే శ్రేయస్కరం ఏ తండ్రి కూడా తన కూతురు కాపురం తనవల్ల చెడిపోవడం సహించలేరు. మీరు కూడా మీ మానసిక ప్రశాంతతను పోగొట్టుకొని లేనిపోని జబ్బులు కొనితెచ్చుకోవద్దు.

విక్రమ్ (గుంతకల్లు)

దయ్యాలు, భూతాలు ఉన్నాయా? "దయ్యం పట్టింది" అని ఎందుకంటారు?

దయ్యాలు, భూతాలు అనేవి కేవలం మన భ్రమలు మాత్రమే! చిన్నప్పటి నుండి ఆ కథలు విని సినిమాలు చూసి మనం వాటిని నమ్ముతాం! "దయ్యం పట్టింది" అనేది ఒక మానసిక జబ్బు. వారికి మానసిక చికిత్స చేస్తే, బాగవుతారు.

శశిరేఖ (మేడ్చల్)

హిప్నటైజ్ చేసిన తరువాత, అతని లేక ఆమె చెప్పుకొనే రహస్యాలన్ని బయటికి లాగవచ్చా?

లేదు.

రామచందర్ (కరీంనగర్)

"హిప్నాటిజం" నిద్ర, మనం మామూలుగా రోజూ పోయే నిద్ర ఒకటేనా?

కాదు. *


అడ్రసు: డాక్టర్ వి.నాగేష్,
ఇండియన్ అకాడమీ ఆఫ్ హిప్నాసిస్
403, 4 ఫ్లోర్,
ఐశ్వర్య బిల్డింగ్,
126 మహాత్మాగాంధీ రోడ్,
సికిందరాబాద్–500 003.
ఫోన్: 847079.


ఆ అస్థిపంజరం తన చూపుడువేలి తెల్ల ఎముకతో ఆ అక్షరాలను చెరిపేసి ఆ స్థానంలోనే వేరే అక్షరాలు రాసి తిరిగి సమాధిలోకెళ్ళిపోయింది. సమాధి ఎప్పటిలా మూసుకుంది. ఆసక్తికొద్దీ ఆ అక్షరాలని చదివాను.

డా. దీన్‌దయాళ్

పరమ కిరాతకుడు! డబ్బుకోసం అనవసరమైన ఆపరేషన్లు చేసి రోగులను మోసం చేశాడు. ఒక స్నేహితుని భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు ద్రోహి... నికృష్టుడు.

క్రమంగా సమాధులన్నీ తెరుచుకోసాగాయి. లెక్కకు మించిన అస్థిపంజరాలు శ్మశానమంతా కనిపించసాగాయి. సమాధులమీది రాతిఫలకాలమీది రాతలను చెరిపి పచ్చి నిజాలను రాస్తున్నాయి. సాధ్యమయినన్ని చదివాను. అందరూ మోసగాళ్ళు, దొంగలు, నమ్మకద్రోహులు, వ్యభిచారులు, మానవత్వంలేని రాక్షసులు, పశువులకంటే హీనులు, ఒకరినొకరు మోసం చేసుకున్న భార్యాభర్తలు, తల్లిదండ్రులని హీనంగా చూసిన తనయులు, ప్రజల నెత్తురుతో దాహం తీర్చుకున్న నాయకులు, డబ్బుకోసం తప్పుడు తీర్పులు చెప్పిన న్యాయవాదులు... ఎన్నో! ఎన్నెన్నో!!... వాళ్ళందరూ తాము బ్రతికుండగా నిర్లక్ష్యం చేసిన పచ్చి నిజాలని రాస్తున్నారు.

'ఆత్మఘోష'కి అద్దం పట్టే రాతలవి.

నాకు సునీత గుర్తుకొచ్చింది. తనుకూడా తన సమాధిమీది ఫలకం మీద ఏమైనా రాసిందేమో! ఆ ఆలోచన వచ్చిందే తడవుగా ఆమె సమాధివైపు పరుగెత్తాను. సగం తెరుచుకున్న సమాధులు, అస్థిపంజరాలు, శవాలు... వీటన్నిటి మధ్యా పరుగెడుతూనే వున్నాను. ఎవరూ నన్ను పట్టించుకోవడంలేదు.


చివరికి సునీత సమాధిని చేరుకున్నాను. అక్కడో అస్థిపంజరం అప్పుడే సమాధిలోకి వెళ్ళిపోతోంది.


"సునీతా!... ప్రియతమా!... నా ప్రేమ దేవతా!!! పిలువబోయాను. గొంతు పెగల్లేదు. సమాధి ఎప్పట్లా మూసుకుపోయింది. అక్కడ ఫలకంమీద అక్షరాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. చదివాను. చదువుతున్న కొద్దీ వళ్ళని వెన్నెల కాస్త మండుటెండలా వేడెక్కసాగింది. రక్తం మరిగి ఆవిరయిపోసాగింది. 'ప్రేమదేవత' అని ఉన్న అక్షరాలు చెరిపేసి అక్కడ ఇలా రాసి వుంది.

'ఆ వర్షపు రాత్రంతా ఇంటిముందు 'పోర్టికో'లో దుఃఖిస్తూ గడిపింది. మరో స్త్రీతో ఉన్న తన భర్త తనముందు దోషిలా నిలబడడం ఇష్టంలేక ఇంట్లోకెళ్ళలేదు. ఆ మర్నాడు జ్వరం వచ్చింది. ఎక్కువయి చచ్చిపోయింది. పిచ్చిది!"

అంతే స్పృహతప్పి సమాధిమీద కూలిపోయాను.

❋ ❋



## పాపం...

అమెరికాలో ప్రముఖులయిన వారు మరింత పాపులారిటీ సంపాదించాలంటే వెంటనే భార్యకు, విడాకులిచ్చేస్తుంటారుట. ఆ వార్త జనంలోకెళ్తే బోల్డంత పబ్లిసిటీయేకదా!

ఇటీవల అనూహ్యంగా మైక్ టైసన్‌ని మట్టి కరిపించి ప్రపంచ హెవీ వెయిట్ ఛాంపియన్‌షిప్‌ను కైవసనం చేసుకున్న జేమ్స్ డగ్లస్‌కూడా తన భార్యకు విడాకులివ్వాలని నిర్ణయించుకున్నాట్ట.

అందుకు అతడు చెబుతున్న కారణాలేంటో తెలుసా? 'తన భార్య తనని బోల్డంత నిర్లక్ష్యం చేస్తుందట, పురుగుని చూసినట్టు చూస్తుందిట!' పాపం అంత భారీకాయుడు, బలవంతుడూ అయినా భార్యదగ్గర పప్పులుడకలేదన్నమాట! ప్చ్

—బి.వి.జగన్మోహనరావ్